# College E Magazine

Helps to write Articles, Essays, Reports, Arts, Drawing and other skill oriented developments.

Composed by
Dept. of Computer Science
Govt. Degree College,
Kalyandurg

ప్రారంభ సంచిక

# Campus Roots – Click Motive

ఉగాది శుభాకాంక్షలతో

నెల : ఫిబ్రవరి 2022 | ప్రారంభ సంచిక | సంపుటి : 01



Dr. Pola Bhaskar IAS
Commissioner
Collegiate Education, AP



Dr. R. David Kumar Swamy,
Joint Director of Collegiate Education.



Dr. D. Nagalinga Reddy,
Regional Joint Director of Collegiate Education



Dr. D. Jaya Rama Reddy,
PRINCIPAL,
Govt. Degree College,

## ఉగాది శుభాకాంక్షలతో

## నూతన ప్రారంభ సంచిక








# Education – Expression

Dr. D. Jayarama Reddy,
Principal,
Govt. Degree College,
Kalyandurg

It is my Pleasure to express my sincere thanks to the Honorable Commissioner Dr. Pola Bhaskar, IAS, Commissioner of Collegiate Education, Dr. R. David Kumar Swamy, Joint Director of Collegiate Education and Dr. D. Nagalinga Reddy, Zone-IV : Regional Joint Director of Collegiate Education, Kadapa for supporting us to work on various activities in addition to from the curricular aspects.

We launch the college Magazine entitled ``Campus Roots" which reflects institutional activities and students creativities

**Education:** Education differentiates human beings with other living beings. Literacy awareness has to be created throughout the country. Parents and students have to be created awareness in the importance of education for better living. Education helps the moral, physical, ecological and social development of every individual

**Expression:** Expression plays a key role in human relations. One of the common problems we observe on students is lack of expression. They are poor at decision making. Lack of expression effects students academic scores. So that they fail to attain good score.

This magazine is a platform to the students to express their views and ideas through creative works or collections and articles. We hope that we could successfully bring the magazine every month with the support of all the staff.

I wish all the best to all the students

---

Chief Editor
Dr. D. Jaya Rama Reddy, Principal

Patrons
Dr. M.V. Seshaiah, Lecturer in Economics
Sri. G L N Prasad, Lecturer in Zoology
Sri. M.Sudhakar, Lecturer in Computer Science

Editors
Dr. P.Sashi Kumar, Lecturer in Botany
Smt. M. Indiramma, Lecturer in English
Sri. M. Paramesh, Lecturer in Telugu

Designing & Technical Support
Sri. M.Sudhakar, Lecturer in Computer Science
Dr. Y.Anjina Reddy, Lecturer in Telugu

Circulation
Dr. B.Sreedevi, Lecturer in Zoology
Smt. T.Krishna Veni, Lecturer in Rural Development

*శత కోటి విలీన కాంతులతో కాంతి పుంజమై*

*సిరిసంపదలతో ఆయు రారోగ్యాలతో*

*అష్ట ఐశ్వర్యాలతో తులతూగుతూ*

*సకల జనుల కాంక్షలను నెర వేర్చడానికి*

*వస్తున్న శ్రీ శుభకృత్ నామ సంవత్సరం పురస్కరించుకొని*

*ఎల్లప్పుడూ మంచి విద్యా బుద్ధులు, సత్ ప్రవర్తనతో మనమందరం మెలగాలని కోరుకొంటూ ....*

*నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ...*

-- *కవర్ పేజీ ఆర్ట్ By S.భాష , **B.COM(CA)***

# కళ్యాణదుర్గం అక్కమ్మ కొండ చరిత్ర

తెలుగు నాట ప్రతి పల్లెకి ఒక చరిత్ర ఉంటుంది. అలాగే మన కల్యాణదుర్గంకి కూడా ఎంతో చరిత్ర ఉంది. కల్యాణదుర్గం పట్టణానికి అక్కమ్మ కొండ ఒక కొండ గుర్తు. గ్రామ దేవతలు ఉండడం అనేది ప్రతి వూరికి ఒక ఆనవాయితీ. అలాగే కల్యాణదుర్గానికి అక్కమ్మ గార్లు గ్రామదేవతలు. వీరు సాత్విక దేవతలు. ఈ అక్కమ్మ గార్ల ప్రస్తావన చాలా చోట్ల వినిపిస్తుంది. బహుశ వీరికి మూలం పురాణాలలో ప్రస్తావించిన స్కంధ మాతలు కావొచ్చు. లేదా శిశువులను సంరక్షించే షష్టీ దేవతలు కావొచ్చు. ఏది ఏమైనప్పటికీ కళ్యాణదుర్గం అక్కమ్మ గార్లు మాతృస్వామ్య వ్యవస్థకు ప్రతీకలు. స్త్రీ ప్రకృతి స్వరూపం. ఉత్పత్తి స్త్రీకి సహజం. కావుననే చాలా చోట్ల స్త్రీ దేవతలు గ్రామ సంరక్షకులు గా వెలసి



ఉంటారు. అనంతపురం జిల్లాలో ఎల్లమ్మ, పెద్దమ్మ, గౌడు సంద్రమ్మ, మారెమ్మ, కుంటి మారెమ్మ, కొల్హాపురమ్మా లాంటి గ్రామదేవతలు కనిపిస్తారు. అలాంటి స్త్రీ దేవతలే అక్కమ్మగార్లుగా గరిగెల రూపంలో కళ్యాణదుర్గం వూరి మొదట్లో కనిపిస్తారు. అసలు ఈ అక్కమ్మ కొండనే పండుకున్న నిండు గర్భిణీ లా కనిపించడం ఓ విశేషం. ఈ కొండ మీదే అక్కమ్మ గార్లు వెలసి ఉండడానికి కారణం జానపదులలో ఈ విధంగా ప్రచారంలో ఉంది. ఈ అక్కమ్మ గార్లు దేశ సంచారం చేస్తూ ఉండగా ఒక సారి స్థిర నివాసం ఏర్పరుచుకోవాలనే కోరిక వీరికి కలిగింది. అసలు ఈ అక్క చెల్లెళ్ళు అందరూ తిరుమల నుంచి వచ్చారని కొందరి నమ్మకం. తిరుమల కాలి నడక మార్గం లో అవ్వాచారి కోనలో అక్క దేవతల గుహ నేటికీ కనిపిస్తుంది. ప్రతి రోజు కొండ దిగేటప్పుడు మన వెంకన్న స్వామి వీరికి గుడి బీగాలు అప్పగించి వెడతాడని ఒక ఐతిహ్యం. ఇలా అక్కడా  ఇక్కడా తిరుగుతూ స్థిర నివాసం కోసం వెదుకుతున్న ఈ అక్కగార్లు కనిపించిన ప్రతి గుట్టమీద కాలు మోపడం, అవి వీరి బరువుకు తాళలేక భూమి లోకి క్రుంగి పోవడం జరుగుతూ ఉండేది. కానీ ఈ అక్కగార్లు కళ్యాణ దుర్గం కొండ మీద కాలు మోపితే అది క్రుంగిపోక స్థిరంగా నిలబడింది. దానితో ఇక ఈ కొండ మీద గుహలో ఉండిపోవాలని అక్కగార్లు నిశ్చయించుకున్నారు. కానీ అప్పటికే ఇక్కడ నాగరాజు నివసిస్తూ ఉండడం తో కొండ మీద ఉండడానికి అతని అనుమతి కోరారు అక్కగార్లు. కానీ

నాగరాజు దానికి నిరాకరించడంతో అక్కగార్లు నాగరాజు తోక పట్టుకుని దొడగట్టు ప్రాంతం దగ్గరకి విసిరి వేసారు. కానీ స్త్రీ సహజమైన సాత్విక స్వభావం తో అక్క మహాదేవతలు కొండ మీద ప్రథమ పూజ నాగరాజుకే కేటాయించారు. అలా ఈ అక్క దేవతలు కళ్యాణ దుర్గం కొండ మీద ఉండిపోవడం, ఈ కొండకు అక్కమ్మ కొండ అనే పేరు స్థిరపడి పోవడం జరిగిపోయింది. ఇంకో ఐతిహ్యం ప్రకారం వీరు వీరభద్రుడి జటాజూటం నుంచి వచ్చారని నమ్ముతారు. ఈ అక్క గార్ల తమ్ముడు పోతు రాజు వీరికి కాపలాగా ఉంటారు. ఈ అక్క మహా దేవతలు కొండ మీద ఉన్న బండ ను పట్టుకుని ఊయల వూగేవారు. అప్పుడు చూడాలి వీరి సౌందర్యం. ఈ అక్క దేవతలలో ఒకరైన కావిళ్ళ మ్మ వీరి మీద అలిగి పక్కన ఇంకో గుహలో తలదాచుకుంది. ప్రతి సోమవారం ఈ అక్కమ్మ గార్ల గుడిలో విశేష పూజలు జరుగుతాయి. నిస్సంతులు ఇక్కడ ఊయల కడితే బహు సంతాన వంతులవుతారని చెబుతారు. ఇక్కడ భక్తులు బంగారూ మరియు వెండి ఊయలలు కూడా కట్టిస్తూ ఉంటారు. ఇక్కడ అక్కదేవతల మందిరంలో సదా శివుడు లింగ రూపంలో దర్శనమిస్తాడు.

అక్క మహా దేవతలు సాత్విక రూపంలో కొలువై ఉండి, భక్తుల కొంగు బంగారం లా విరాజిల్లుతూ ఉన్నారు. ఇదండీ మన అక్క మహా దేవతల చరిత్ర. తెలుసుకున్నారుగా....ఇక బయలుదేరండి......వారి దర్శనం చేసుకుని వద్దాం.

-- G.L.N. ప్రసాద్, జంతు శాస్త్ర విభాగాధిపతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కల్యాణదుర్గం

---

## *World Water Day March 22, 2022*

"World Water Day " నీ మా కళాశాలలో జరుపుకున్నాం .ఈ కార్యక్రమానికి గౌరవనీయులైన ప్రిన్సిపాల్ Dr. జయరాం రెడ్డి గారు అధ్యక్షత వహించారు. మొదట ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ శేషయ్య గారు ప్రారంభించారు. నీటి యొక్క ప్రాముఖ్యతను PPT ద్వారా వివరించారు. నీటిని మనం ఎలా కాపాడుకోవాలో చెప్పారు. తర్వాత ప్రిన్సిపాల్ గారు నీటి గురించి కొన్ని విషయాలు మాట్లాడారు. ఆయన తన చిన్నతనంలో నీటిని ఎలా వాడుకున్నారు , నీటి పరిస్థితి అప్పుడు ఎలా ఉండేది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు నీటిని వృధా చేయకూడదు ,నీటిని సద్వినియోగం చేసుకోవాలి , నీటిని పొదుపుగా వాడుకోవాలి అని చెప్పారు. ఆ తర్వాత కంప్యూటర్ సైన్స్ అధ్యాపకు లైనా సుధాకర్ సార్ గారు నీటి గురించి మాట్లాడారు ఆయన నీటి గురించి చిన్న



ఉదాహరణతో చెప్పారు. ఉదాహరణ సుధాకర్ సార్ కుటుంబాన్ని ఊహించుకుని చెప్పారు. ఆ ఉదాహరణ విద్యార్థులకు బాగా అర్థమైంది. సార్ చెప్పిన మాటలు రాబోయే తరాలు నీటిని ఎన్ని డబ్బులకు కొనాల్సి వస్తుందో అని చెప్పారు. ఆ కాలంలో నీటిని కొనేవారు కాదు ఇప్పుడున్న కాలంలో నీటిని కొనాల్సిన పరిస్థితి వచ్చింది అని చెప్పారు. ఆ తర్వాత కాంతారావు సార్ గారు మాట్లాడారు సార్ గారు మానవులు నీటిని ఎంత తీసుకోవాలి ఒక రోజులో ఆరు లీటర్ల నీటిని తాగాలి అని చెప్పారు. ఎటువంటి పరిస్థితుల్లో నీటిని తాగకూడదు విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న P.S లక్ష్మీ మేడం గారు నీటి




గురించి మాట్లాడారు .ఆ తర్వాత ప్రిన్సిపాల్ గారు విద్యార్థులకు నీటిని ఎప్పుడు వృధా చేయకండి , నీటిని కాపాడుకోండి, నీటిని రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కొందరు మాట్లాడారు. వారు నీటి గురించి వారి ఆలోచనలు వివరించారు. ఇక చివరగా తెలుగు అధ్యాపకు లైనా శ్రీ పరమేష్ సార్ గారు నీటి గురించి చెప్పి ఒక పద్యం తో కార్యక్రమాన్ని ముగించారు.

Reported By : Shaik Asha, I B.Sc (MPCs)

## <u>కళాశాల – అధ్యాపకులు – నాజీవితం</u>

అందరికీ నమస్కారం. నా పేరు రాయల రాజేష్. నేను కళ్యాణదుర్గం దగ్గర రాయలప్పదొడ్డి అనే ఒక చిన్న మారుమూల గ్రామంలో ఆర్థికంగా నిరుపేద వ్యవసాయ కుటుంబం లో జన్మించాను. మా వంశంలో నేనే మొట్ట



మొదటి అక్ష్యరాశ్యుడిని. కుటుంబ పరిస్థితి ఆర్థికంగా బాగోకపోవడం వల్ల ప్రాథమిక విద్యాభ్యాసం అంతా అమ్మమ్మ వాళ్ళ ఊళ్లో జరిగింది. తొమ్మిది, పది తరగతులు మా ఊళ్ళో Z P H S రాయలప్పదొడ్డి లో చదివాను. ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కళ్యాణదుర్గంలో చదవడం జరిగింది. ఇంటర్మీడియట్ తర్వాత ఫ్రెండ్స్ అందరూ అనంతపురములో జాయిన్ అవ్వడానికి నిర్ణయించుకున్నారు. కానీ నా కుటుంబ

పరిస్థితుల నేపథ్యంలో నేను చదువు కొనసాగించలేని సమయంలో ఎడారిలో ఒయాసిస్ లా కనిపించిన కల్పతరువు మా కళ్యాణదుర్గం S V G M ప్రభుత్వ డిగ్రీ కళాశాల. ఎన్నో ఆశలు ఆశయాలు కలలు వాటిని నిజం చేసుకోవాలన్న తపన ... కానీ అవకాశాలు కంటికి కనిపించనంత దూరం... అలాంటి పరిస్థితి లో కూలిపోతుంది అనుకుంటున్న నా చదువుల సౌధాన్ని పట్టుకుని నిలపెట్టిన నా చదువుల అమ్మ నా S V G M ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

డిగ్రీ లో B.Z.C గ్రూప్ లో సీట్ లభించినప్పుడు కౌన్సెలింగ్ ప్రక్రియ రోజు సన్నివేశం ఈ సమయంలో నా కంటి సుడిలో చెరగని జ్ఞాపకం ట్యూషన్ ఫీజు ...₹ 700 చెల్లించాలి అని క్లర్క్ సార్ చెప్పినపుడు నా నిస్సహాయత ను నా కళ్ళలో చూసి పెద్దమనసుతో అర్థం చేసుకుని నాకు వారం రోజులు సమయం ఇచ్చిన ఆ నాటి మా కళాశాల క్లర్క్ సార్ నిజంగా నా జీవితాన్నే మలుపు తిప్పారు అని చెప్పగలను ఆ రోజు నాకు నా .SVGM ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సీట్ ఇవ్వకపోయి వుంటే ఈ రోజు నా జీవితం ఒక పెద్ద ?? కాలేజీ లో జాయిన్ అయిన తర్వాత మా అధ్యాపకులను ఆరాధిస్తూ వాళ్ళు చూపిన మార్గదర్శకత్వంలో ముందుకు సాగుతున్న క్రమంలో మా బోటనీ అధ్యాపకులు అయిన A.V.S విజయ్ కుమార్ సార్ గారు ఇచ్చిన ప్రేరణ జీవితం లో ఏదైనా సాధించగలం అన్న నమ్మకాన్ని నరనరాల్లో నింపితే నిర్మలమ్మ మేడం శైలజా రాణి మేడం ఆదిలక్ష్మి మేడం సుచరిత మేడం మాలో సబ్జెక్ట్ నాలెడ్జ్ ....ని పెంపొందిచారు .

ఎన్నో రోజులు కాలి కడుపుతో ఉన్న మమ్మల్ని మా కళాశాల బెంచ్ లే అమ్మ ఒడిలా సేదతీర్చాయి మా .... . గురువుల మాటలే శక్తిని అందించాయి చుట్టూ సమస్యల కూపం గాడా ంధకారం ... ఒకే ఒక ఆశ మా కళాశాల ... మాలో ఎప్పుడూ ఎలాంటి అపనమ్మకం కలగకుండా మమ్మల్ని ప్రేరేపించి కళ్యాణదుర్గం లాంటి మారుమూల ప్రాంతం నుండి జిల్లా స్థాయిలో అనేక పోటీలలో పాల్గొని విజయాలు సాదింపచేసి మాలో ఎనలేని ఆత్మవిశ్వాసాన్ని నింపింది . జిల్లా స్థాయిలో వకృత్వ పోటీలలో ప్రథమ బహుమతి పొంది అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీ అనిల్ కుమార్ సార్. గారితో అవార్డ్ తీసుకోవడం జిల్లా స్థాయి క్విజ్ పోటీలు లో విజయాలు సాధించడం ఇవన్నీ మా గురువులు మాకు కల్పించిన అవకాశాలు అలాగే ...JKC ద్వారా మాలో కమ్యూనికేషన్ స్కిల్స్ ని పెంపొందించడం కోసం మా గురువులు చేసిన కృషి ఎప్పటికీ అత్యంత స్ఫూర్తిదాయకం ఇవన్నీ మాకు జీవితం లో ఎన్ని సమస్య.లు ఎదురైనా మా ఆశయాలను సాధించి తీరాలి అనే దృఢ సంకల్పానికి కారణం అయ్యాయి ఒక వైపు చిన్న చిన్న పనులు . ఇలా.. ఒక వైపు కళాశాల .. చేసుకుంటూ3 సంవత్సరాలు )2007 --2010) చాలా వేగంగా గడిచిపోయాయి అన్ని. .కష్టాలకు ఓర్చి మా కళాశాల మమ్మల్ని పట్టభద్రుల గా చేసింది

తర్వాత నేను M.Sc ప్రవేశ పరీక్ష రాసి S.K. University లో సీట్ సంపాదించి M.Sc Distinction లో పాస్ అవ్వడం జరిగింది అప్పటి వరకు ఏదైనా సాధించాలి అని కసితో ఐతే వున్నాం కానీ ఏమి సాధించాలి అనే స్పష్టత.

దిశ తెలియని నాకు మరో సారి నా..ఇలా సాగుతూ పరిగెడుతూ... అన్ని పోటీ పరీక్షలకు చదవడం కష్టపడడం .... లేదు S V G M ప్రభుత్వ డిగ్రీ కళాశాల శ్రీ.G.L.N. Prasad సార్ గారి రూపంలో కొత్త దారిని బాసట గా చూపింది సార్ తో . ... పరిచయం నా జీవితం లో ఒక మేలి మలుపు2010 నుండి ఇప్పటి వరకు నేను ..... ఎప్పటికీ ...G.L.N Prasad సార్ గారి ఏకలవ్య శిష్యుడిని సార్ విద్యార్థులకు చేస్తున్న సేవ వారిచ్చే గైడెన్స్ పాజిటివ్ ఎనర్జీ ప్ ..రేరణ ఇవన్నీ ఎంతో ... సార్ మా . మంది పిల్లల జీవితాలను మర్చేస్తూనే వుంటాయిSVGM ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు రావడం ఇక్కడి విద్యార్థుల అదృష్టం నా .M.Sc తర్వాత నేను కార్పొరేట్ కళాశాల లో నీట్ లెక్చరర్ గా జాయిన్ అయ్యి నా కళాశాల ఇచ్చిన నాలెడ్జ్ ప్రేరణ ల తో రాణించి దేశస్థాయి లో టాప్ నీట్ లెక్చరర్ లలో ఒకడిగా ఉంటూ ..36 lakh per annum package కి చేరుకోవడం వెనక ఉన్న ఒకే ఒక సపోర్ట్ నా డిగ్రీ కళాశాల అయితే అప్పుడే నేను ...APPSC ద్వారా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ గా ఎంపిక కాబడి ప్రభుత్వ జూనియర్ కళాశాల బొమ్మణహాల్ లో పనిచేస్తున్నాను ... ఆ రోజు నాకు చదువుకునే అవకాశం నా కళాశాల రూపంలో దొరక ... ఎక్కడ నుండి ఎక్కడకుడం నా అదృష్టం నాకొక్కడికే ఇంత చేసిన కళాశాల ... మిగిలిన వారందరికీ ఇంకెంత చేసి ఉంటుంది ,పోతే నేను గమనించిన నేటి విద్యార్థులు విద్య అన్నా అధ్యాపకు ,కళాశాల అన్నా ,లుఅన్నా తల్లిదండ్రులన్నా ఏ భావన లేకుండా ప్రవర్తించడం ఒకింత ఆందోళన కలిగించే విషయం .

నా లాంటి ఎంతో మంది విద్యార్థుల భవితవ్యం తీర్చిదిద్దే మా SVGM ప్రభుత్వ డిగ్రీ కళాశాల మునుపటి కంటే అనేక రంగాలలో అత్యుత్తమ కళాశాలగా విరాజిల్లుతూ ఇటు సైన్స్ అటు ఆర్ట్స్ గ్రూపుల్లో అత్యుత్తమ అధ్యాపకుల దిశానిర్దేశంలో అన్ని రకాల అధునాతన వసతులు, లాబొరేటరీస్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్లు , స్పోర్ట్స్, NSS , కరీర్ గైడెన్స్, కంప్యూటర్ బేస్డ్ లెర్నింగ్, టెక్నికల్ లెర్నింగ్, స్మార్ట్ క్లాసెస్ కాంపిటీటివ్ అవేర్నెస్, e- క్లాస్ రూం ఫెసిలిటీస్, లైబ్రరీ ఫెసిలిటీస్ తో మన సమాజానికి ఎంతో మంది ఉత్తమ విద్యార్థులను అందిస్తూ భావి భారత పౌరులను తయారు చేస్తూ విద్యార్థుల సేవలోనే పురోగమిస్తున్న నన్ను చదివించి పెంచిన తల్లి నా -S V G M ప్రభుత్వ డిగ్రీ కళాశాల గురించి ఏమి చెప్పాలో తెలియని పూర్వ విద్యార్థి ...ఒక్కటి మాత్రం గర్వంగా చెప్పగలడు . నా జీవిత పోరాటం లో నన్ను ఒడ్డుకు చేర్చిన నావ నా కళాశాల , నా అధ్యాపకులే నావికులు , G.L.N. Prasad సార్ ఈ ప్రయాణం లో నా దిక్సూచి.నా ఈ జీవితం వీరందరూ పెట్టిన విద్యా బిక్ష ....

🙏🙏 రాయల రాజేష్ పూర్వ విద్యార్థి(2007-2010)

S V G M ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం.

# కళాశాల పూర్వ విద్యార్థిని కళాశాల సేవలను గుర్తిస్తూ ...

నా పేరు P.కళ్యాణి మాది కళ్యాణదుర్గం దగ్గర సిబావి అనే గ్రామం , మా నాన్న వ్యవసాయం చేస్తారు మా కుటుంబం పూర్తిగా గ్రామీణ నేపథ్యం అయితే 2013 -2016 సంవత్సరంలో నేను ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గంలో బిఎస్సీ డిగ్రీ కోర్సు పూర్తి చేసుకున్నాను . డిగ్రీ మొదటి సంవత్సరం చేరినప్పటి నుండి groups కి ప్రిపరేషన్ మొదలు పెట్టాను . ఇందుకుగాను కళాశాలలోని లైబ్రరీ లో లభించు అన్ని రకాల న్యూస్ పేపర్లు కాంపిటీటివ్ skills సంబంధించిన పుస్తకాలు , పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల సిలబస్ లకు Text




పుస్తకాలు మరియు కొంతవరకు సంగ్రహించిన మెటీరియల్ విరివిగా లభించడమే కాకుండా కళాశాలలోని అధ్యాపకులు విద్యార్థుల యొక్క భవిష్యత్ కార్యాచరణ గురించి ముందే తెలుసుకొని ప్రత్యేకమైన తర్ఫీదు ఇస్తారు . అయితే కళాశాల నాన్ రెసిడెన్షియల్ కళాశాల అవ్వడం తోటి మనము ఇంటిలో ఎక్కువగా ప్రిపరేషన్ కావాల్సి ఉంటుంది . కళాశాలలో కరికులం కు సంబంధించిన సిలబస్ తో పాటు JKC ద్వారా కమ్యూనికేషన్ Skills, రీజనింగ్ , ఇంగ్లీష్ వంటి ప్రత్యేకమైన అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది . అప్పుడప్పుడు guest Lectures/అతిథి ఉపన్యాసముల చేత విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని నింపడానికి కూడా ప్రయత్నం చేస్తుంటారు. ఇది ఎంతో విషయం హర్షణీయమైన విషయం. ఈ మధ్యకాలంలో నేను కళాశాలను సందర్శించడం జరిగింది. అయితే ఆ సందర్భంలో జువాలజీ , కంప్యూటర్ సైన్సు విభాగం వారు సంయుక్తంగా నా చేత కూడా guest lecturer ఇప్పించి విద్యార్థులను మోటివేట్ చేయించారు . నాకు ఆ సందర్భంగా CCE వారు కూడా కొత్త కొత్త కోర్సులను వర్చువల్ గా ప్రారంభించి విద్యార్థులకు వాళ్లు ఎంపిక చేసుకున్న ప్లాట్ ఫామ్ మీద చాలా తక్కువ సమయంలోనే మంచి ఉద్యోగాలు సంపాదించుకునే విధంగా ట్రైనింగ్ ఇస్తున్నారు అని తెలిపారు.

నన్ను కంప్యూటర్ సైన్సు అధ్యాపకులు శ్రీ ఎం సుధాకర్ గారు ఫోన్ ద్వారా సంప్రదించి కళాశాల మ్యాగజైన్ గురించి తెలియజేసి నా యొక్క వివరణ అడగడం అభిప్రాయం అడగడం ఒకింత సంతోషంగా భావిస్తూ ఈ వివరణ తో మీ ముందుకు వచ్చాను.

_ P.Kalyani, Asst. Section Officer, AP Secretariat, Amaravathi.

అందరికీ ఉగాది శుభాకాంక్షలు || అందరికీ ||



పగటిపూట సూర్యుడు మొక్కలకు, జగతికి

సూర్య కిరణాలు అందిస్తాడు


రాత్రిపూట చంద్రుడు అందరికీ

వెన్నెలను అందిస్తాడు

ఆనందాల పండుగ ఉగాది || అందరికీ ||

మైమరిచి పోయే పండుగ ఇది

మనుషుల అను రాగం అద్భుతం



కోయిల రాగం మహా అద్భుతం

మామిడి తోరణాలతో గుమ్మం అలంకృతం

వాకిట ముగ్గులతో రంగుల అలంకరణ || అందరికీ ||




స్వేచ్ఛగా జీవించే పక్షులు

ఆనందం గా చేసుకునే పండుగ

అలలా అలా వచ్చే సముద్రం

అలా వచ్చి పోయే పండుగ

పిండివంటలతో కడుపుకు మేత || అందరికీ ||



సంతోషంతో సాగరాల కేరింత ఈత

రంగు రంగుల పండుగ అలా అలా

హృదయాన్ని ఆనందపరిచే పండుగ

వసంతాల పండుగ ఇది

పరిమళాలతో నిండిపోయే పండుగ ఇది || అందరికీ ||

రచన : షేక్ రిజ్వానా, I MPCs, SVGM Govt. Degree College, Kalyandurgam

## చదువు

చదువు ఎంతో నేర్పుతుంది, విజ్ఞానాన్ని ఇస్తుంది.
చదువు జీవితాలను మారుస్తుంది
చదువు గొప్ప కీర్తిని అందిస్తుంది
చదువు ప్రాణమిత్రులను ఇస్తుంది
చదువు జీవిత సత్యాలను నేర్పుతుంది
చదువు వినయాన్ని వివేకాన్ని ఇస్తుంది
చదువు గొప్ప ఉపన్యాసకులను చేస్తుంది
చదువు దేశ అభ్యున్నతికి పాటుపడుతుంది.

## మధురం -సుమధురం

ఆకాశంకంటే విశాలమైనది తెలుగు భాష
సముద్రం కన్నా లోతైనది తెలుగు భాష
మాతృ ప్రేమ కన్నా మధురమైనది తెలుగు భాష
తరతరాల చరిత్ర కలిగిన తెలుగు భాష
మాతృభాష లేకపోతే భవిష్యత్తుకు వెలుగే లేదు
తెలుగు మరచిపోతే మన జాతికే మనుగడ లేదు.

## రైతు

రైతన్నకు లేదు కులం
రెక్కల కష్టమే అతని అభిమతం
రైతు చెయ్యకపోతే సేద్యం
దైవానికి సైతం ఉండదు నైవేద్యం
రైతు చేపట్టకపోతే హాలం
ఎవరి చేతికి అందదు ఫలం
రైతు నవ్వితే కోలాహలం
కంట కన్నీరు పెడితే కలకలం
రైతన్న చేతి భోజనం
కటిక గంజైనా అమృతం
అందుకే రైతన్న జీవితం
కావాలని ఆనంద సాగరం
కోరుకోవాలి ప్రతి హృదయం

**-- ఏం పరమేష్ తెలుగు అధ్యాపకులు**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కళ్యాణదుర్గం**

## లక్ష్యం వైపు దూసుకెళుతున్న విద్యార్థిని

కళాశాల పాఠం చెప్పి పరీక్ష పెడితే, జీవితం పరీక్ష పెట్టి పాఠం చెబుతుంది. తరగతి గది లో నేర్చుకున్నది జీవితంలో సమన్వయం చేసుకోవడం అందరికీ సాధ్యం కాదు. “క్లాసు రూములో తపస్సు చేయుట వేస్ట్ రా గురూ, జీవితం అన్నది బయట ఉన్నది చూడరా గురూ....పాటాలతో...పట్టాలతో టాటాలు, బిర్లాలు కారెవ్వరూ!!!” అని ఒక సినీ కవి అన్నారు. తరగతిలో నేర్చుకున్న అంశాల వల్ల ఒక తరం మారే సమయం వచ్చింది



అని తెలియజేస్తున్న సురేఖ కథనం ఇది. సురేఖ కల్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బి.కాం కంప్యూటర్ అప్లికేషన్స్ చదువుతున్న విద్యార్థిని. పేదరికాన్ని తిడుతూ కూచోక...జయించే ప్రయత్నం చేస్తున్న కథనం ఇది. ఈ అమ్మాయి పేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థిని. కుటుంబం లో అందరూ పండ్ల వ్యాపారం చేస్తూ జీవిస్తున్నారు. కాలాన్ని బట్టి పండ్ల అమ్మకం సాగిస్తున్నారు. ప్రస్తుతం కళ్యాణ దుర్గం ఊరిలోనే పుచ్చ కాయల వ్యాపారం కొనసాగిస్తున్నారు. తండ్రి చేస్తున్న వ్యాపారానికి చేదోడు వాదోడుగా ఉంటూనే, చదువును కొనసాగిస్తూ ఉంది ఈ అమ్మాయి. ఇటీవల కాలం లోనే ఈ వ్యాపారం హోల్ సేల్ స్థాయికి ఎదగడం విశేషం. బి.కాం లో నేర్చుకున్న వ్యాపార మెళుకువలను ఇక్కడ అన్వయించుకోవడం వలననే ఇది సాధ్యం అయ్యిందని చెపుతోంది సురేఖ. వ్యాపార లావాదేవీలు, చిట్టా పద్దులన్నిటినీ స్వయంగా సురేఖే చూసుకుంటూ ఉంది. ఈ విధంగా కళాశాలకు హాజరవుతూనే, విరామ సమయంలో తండ్రికి వ్యాపారం లో తోడ్పడుతూ ఉన్న సురేఖ కు ఆర్మీ లో చేరి దేశానికి సేవచేయాలనే లక్ష్యం ఉంది. దీనిలో భాగంగా ప్రతి దినం రన్నింగ్, జంపింగ్ ప్రాక్టీస్ చేస్తూ ఉంది. సురేఖ మోటార్ బైక్ మరియు కారు డ్రైవింగ్ లో శిక్షణ పొందింది. సురేఖ పళ్ళ వ్యాపారంలో కూడా పర్యావరణ స్పృహ ను కలిగి వుండడం విశేషం. పుచ్చ కాయలు కోసిన తరువాత వచ్చిన తొక్క మరియు గుజ్జును వృధా పరచకుండా, వాటిని పోగు చేసి, వారి అమ్మమ్మ ఇంట్లో పశువులకు మేత గా ఉపయోగిస్తూ ఉంది. ఇటీవలనే ఈ అమ్మాయి నిర్వహిస్తున్న ఫ్రూట్ స్టాల్ ని కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు సందర్శించడం జరిగింది. సురేఖ ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులందరూ కూడా తమ తల్లి తండ్రులకు ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉంటూనే చదువుకోవాలని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా తెలియజేసారు.

## విద్య లో టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యత

శ్రీ. బి. జగన్నాథ్, గణిత శాస్త్ర అధ్యాపకులు
పి. శ్రీనాథ్, I MPCs, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కల్యాణదుర్గం.

**విద్య** : విద్య అనగా మానవుల్లో దాగి ఉన్న అంతర జ్ఞానాన్ని వెలికితీయడం , సమాజ ఉన్నతికి ఉపయోగపడుతూ భవిష్యత్ తరాలకు భరోసా ఇచ్చేలా ఉండడం.

**టెక్నాలజీ:** వాణిజ్య లేదా పరిశ్రమ లలో ఉన్న వనరులను ఉపయోగించుకుని ఆశించిన ఫలితం కంటే కొన్ని వందల రెట్ల లో ఎక్కువ ఫలితాన్ని తక్కువ శ్రమతో వచ్చేలా చేయడం. సమాచార సాంకేతిక జ్ఞానాన్ని అందించడం ద్వారా యువతకు ముఖ్యంగా విద్యార్థులకు విస్తృత అవకాశాలను సృష్టించడం.

నేర్చుకునే అవకాశాలను పెంచడానికి అన్ని రకాల ఆధునిక మీడియా మరియు సాంకేతిక వనరుల యొక్క మిశ్రమ ఉపయోగమే ఎడ్యుకేషన్ టెక్నాలజీ. విద్య సమాజ అభివృద్ధికి ప్రధాన భూమిక అని సాంకేతికత నిపుణులు

సూచిస్తున్నారు. గతంలో ఉపాధ్యాయులు కఠినమైన సాంప్రదాయ పద్ధతిలో బోధించేవారు. విద్య అనేది జ్ఞానం మరియు ఆలోచనలను ప్రభావితం చేసే ప్రక్రియగా భావించబడింది. విద్య అనేది పరస్పర చర్య మరియు వ్యక్తుల మధ్య కమ్యూనికేషన్ ప్రక్రియగా పరిగణించబడుతుంది. ఆధునిక ఉపాధ్యాయుడు అభ్యాస అభివృద్ధికి మార్గనిర్దేశం చేయడానికి మరియు సులభతరం చేయడానికి సహాయం చేయాలి . ఉపాధ్యాయుడు వెనుకబడిన విద్యార్థులను ప్రేరేపించాలి. అటువంటి సందర్భంలో టెక్నాలజీతో బోధన బాగా ఉపయోగ పడును. విద్యార్థుల యొక్క ర్యాంకులు, గ్రేడులను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణయించడానికి టెక్నాలజీ ఉపయోగిస్తున్నారు. విద్యా సాంకేతికత, ఈ- లెర్నింగ్ నేర్చుకొనే విధానాన్ని సులభతరం చేయును. సాంకేతిక అక్షరాస్యత, పాఠ్యాంశాలలో సాంకేతిక నైపుణ్యాలను చేర్చడం ద్వారా విద్యార్థుల భవిష్యత్ ను ఉన్నతంగా తీర్చి దిద్దవచ్చు అని ప్రస్ఫుటంగా తెలుస్తుంది.

గతంలో విద్యార్థులు ఐటీ నైపుణ్యాలు నేర్చుకోవడ ము అందని ద్రాక్షలా ఉండేది. దానితోపాటు దారిద్ర్యరేఖ దిగువన ఉన్న BPL కుటుంబాల విద్యార్థులు ఐటీ నైపుణ్యాల గురించి కనీసం ఆలోచన చేయడానికి కూడా భయపడాల్సిన స్థితి ఉండేది. 2004 సంవత్సరము నుండి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న విద్యార్థులకు ఎటువంటి కోర్సులు అయినా ప్రభుత్వ ఖర్చుతో చదువుకునే వెసులుబాటును కల్పించింది. చాలా కుటుంబాలు లేదా గ్రామాలలో నేడు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని చాల మంది ఉన్నత చదువులు చదువుతూ, తరతరాలుగా అనుభవిస్తున్న ఆర్థికవెనుకబాటుతనాన్ని అదిగమించి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధిస్తున్నారు. ఇందుకు కొనసాగింపుగా ప్రభుత్వాలు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి కూడా NRI విద్యా పథకం ద్వారా కూడా తోడ్పాటును అందిస్తున్నాయి. సాంకేతిక విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కూడా విరివిగా లభిస్తున్నాయి.


లాక్ డౌన్ సమయంలో అన్ని రంగాలు మూత పడినప్పటికీ ఒక్క విద్యా రంగం మాత్రం నిరంతరాయంగా కొనసాగింది. ఇలా కొనసాగడానికి టెక్నాలజీ ఎంతో ఉపయోగపడింది. విద్యార్థు లు ఆన్లైన్ మరియు వర్చువల్ క్లాసుల ద్వారా అబ్యాసనను కొనసాగించారు. విద్యార్థులు ఈ అవకాశాలను ఉపయోగించుకొంటూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆశిస్తూ...

## Parents Meeting


కళాశాల మాకు పాఠాలు చెప్పి వదిలేస్తుంది అనుకున్నాము కానీ, పాఠాలతో పాటు భవిష్యత్ గురించి ఆలోచిస్తుంది అని చేరిన తర్వాత పది రోజులలోనే తెలుసుకున్నాము. అక్కడ నుండి ఒక నెల పాఠాలు విన్న తర్వాత

అనుకోకుండా ఒక రోజు మా గురువులు కొంతమంది వచ్చి మీ పేరెంట్స్ తో మాట్లాడాలి అని అనుకుంటున్నాము అని అన్నారు. మేము మా మీద కంప్లైంట్ చేస్తారేమో అని ఫీల్ అవుతుంటే అధ్యాపకులు మీ గురించి ఏమీ చెప్పడానికి కాదు మేము మీ గురించి మరింత తెలుసుకోవడానికి, మిమ్మల్ని బాగా చదివించడానికి మరియు మీ ఇంట్లో వాతావరణం అనుకూలంగా ఉంచేలా మాట్లాడాలి అనుకుంటున్నాము అని చెప్పారు.

ఆ మాటకి మేము కూడా సరే అన్నా ము, కానీ ఇప్పుడున్న గ్రామీణ ప్రాంతాలలో ఒకరోజు పనికి పోకపోతే




ఇంట్లో ఇబ్బందులు ఎదురవుతాయి అని అన్నాము. ఈ విషయము గురించి ఆలోచించి అధ్యాపకులు మీ తల్లిదండ్రులకు తీరిక దొరికే సమయం సాయంత్రం కాబట్టి మనం వర్చువల్ మీటింగ్ పెట్టుకుందా ము అని అన్నారు. మేము కూడా సరే అన్నాము. అధ్యాపకులు వర్చువల్ మీటింగ్ ని సాయంత్రము 6 నుండి 7 వరకు నిర్వహించుకుందాము అన్నారు. మేము 7 నుండి 8 వరకు తీసుకోమని అన్నా ము. ఈ విషయానికి అధ్యాపకులు సరే అన్నారు. ఇక సాయంత్రం వర్చువల్ మీటింగ్ కు ప్రిన్సిపాల్ గారు , అధ్యాపకులు, పేరెంట్స్ విద్యార్థులు అందరూ ఈ మీటింగ్ కి హాజరు అయ్యారు. ముందుగా ఈ మీటింగ్ లో కంప్యూటర్ లెక్చరర్ సుధాకర్ సర్ గారు అందరినీ ఆహ్వానించారు. ప్రిన్సిపాల్ సర్ విద్య ఆవశ్యకతను తెలియచేస్తూ కళాశాలలో ఉన్న సదుపాయాలు, అధ్యాపకుల వివరాలు విద్యార్థులు భవిస్యత్తు పట్ల వారి ప్రణాళికలు మరియు ఇతర విషయాలు వివరించారు. అధ్యాపకులు మా బలాలను ఉపాది అవకాశాలను వివరించారు. ఇక అధ్యాపకులు మా తల్లి దండ్రులకు "ప్రతిరోజు కనీసము కాసేపైనా పిల్లలతో కళాశాల / పాఠ్యాంశాల గురించి




చర్చించండి" అని తెలిపారు. దానికి మాతల్లి దండ్రులు మేము TVలు కూడఆపి పిల్లల చదువులకోసం, వారి భవిస్యత్తు కోసం పాటు పడుతాము అని తెలిపారు.

కళాశాల విద్యార్థుల చదువు, భవిస్యత్తు గురించి కళాశాలలోనే కాకుండా మాతో కూడా చర్చించి మా పిల్లల భవిష్యత్తుకు మాతో కూడా ప్రణాళిక రచించే ప్రయత్నం చేసిన ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ఉన్నందుకు మా అమ్మ నాన్నలు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.

-- Reported By Arun, I MPCs

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆహార మేళా

కళ్యాణ దుర్గం ప్రభుత్వ డిగ్రీ కళశాల లో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యం లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. దీనిలో సుమారు వంద మంది విద్యార్థులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. అనేక రకాల ఆహార పదార్థాలను విద్యార్థినీ విద్యార్థులు



వండి వార్చి వడ్డించారు. వారు చేసి తీసుకువచ్చిన స్థానిక వంటలు చూపరుల నోళ్లను ఊరించాయి. పచ్చ ళ్ళు, ఊరిపిండులు, రోటి పచ్చళ్ళు, హోళిగలు ఇలాంటివెన్నో సందర్శకుల ను ఆకట్టుకున్నాయి. రాగి ముద్దలు, కోసుంబ్రీ లాంటి కర్ణాటక రుచులు కూడా తిన్న వారి మనసులను దోచుకున్నాయి. అన్ని సంప్రదాయాల వంటకాలు విద్యార్థులు చేసిన తీరు అమోఘం అన్నారు సందర్శకులు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ " ఆహారం...ఆరోగ్యం రెండూ పరస్పరం ఒక దాని మీద ఒకటి ఆధార పడిఉన్నాయి. జంక్ ఫుడ్స్ తినకుండా, ఇంట్లో అమ్మ చేతి వంటలు తింటే ఆరోగ్యం బాగుంటుంది. బెల్లం తో చేసిన పదార్థాలు తింటే, అమ్మాయిలకు ఇనుము ధాతు లోపం రాదు" అని



చెప్పారు. కార్యక్రమ రూపకర్త రుక్మిణి భాయి మాట్లాడుతూ " మట్టి ముంతల లో ఆహారాన్ని వండడం మంచిది. ఆహరం లో ఎక్కువగా చిరు ధాన్యాలు ఉండేలా చూసుకోండి. స్థూల కాయం కలుగజేసే ఆహార పదార్థాలు తినకండి" అని చెప్పారు. న్యాయ నిర్ణేతలుగా RDT కాంటీన్ మేనేజర్ U. జ్యోతి, జంతుశాస్త్ర అధ్యాపకురాలు బసిరెడ్డి శ్రీదేవి, ఆర్థిక శాస్త్ర అధ్యాపకురాలు P.S.లక్ష్మి వ్యవహరించారు. M.నగేష్, B.K. నివేదితా, V.గంగాధర్ మరియు P.లతా బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమం లో శశి కుమార్, లక్ష్మి నారాయణ, కాంతారావు,నాగ మస్తాన్, జ్యోతమ్మ, కృష్ణ వేణి, అఖిల, సుధాకర్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

Reported By: Shiva, I B.Sc (MPCs)

# Why to Study Physics

**P. Surya Nagi Reddy**
**Lecturer in Physics**

Physics is a science based on the concept of models. It aims at creating a picture of the real world in our consciousness and it is important that the picture reflects the actual properties of nature. The meaning derived from physics furnishes the basic features of the universe, hence it teaches us about mass-energy that takes the form of an atom, a protein, an oak,leaf and a child; it shapes the human imagination and finds expression in art,literature and music; it inspires the habits of mind which establishes the tone, the character of human culture. Physics explains events occuring in nature and has a power to predict and understand any natural event.

The word Physics is originated from Greek word phusis, meaning na-true. Thus the science of nature around us is physics. Physics-the study of mysteries of matter and energy around us- has fascinated those intrigued by the nature and origin of the universe. Physics, the most fundamental Physical science, is concerned with the basic principles of the universe. It is the foundation upon which the other physical sciences-astronomy,chemistry,geology etc., are based. It is no exaggeration to say that all other natural sciences, being in some way of reflection of the physical world, depend upon the field of physics for some understanding of natural phenomena and for some of the most effective methods lying in them. The beauty of physics in the simplicity of the fundamental physical theories and in the way just a small number of fundamental concepts, equations, and assumptions and can alter and expand our view of the world around us.

Physics is a science based upon experimental observations. The acquaintance with physics helps us to realize the working principle of many of our daily necessities. Physics enables us to understand why it is difficult to walk on a smooth plane, why we beat the carpet, for dusting, why the electric fan moves, how the cars,aeroplanes, space, rockets, refrigerators,alarm clocks,radios,televisions,etc work. Thus physics unveils some of the mysteries of nature and makes familiar with the modern world. Physics has helped in many technological advances in recent times. Some of the most recent developments are unmanned space missions and manned moon land landings, micricircuity and high speed computers, and sophisticated imaging techniques used in scientific research and medicines. The impacts of such developments and discoveries on society have indeed been great,and it is very likely that further discoveries and technological developments will be exciting, challenging and of great benefit to humanity.

______




పై చిత్రాన్ని మన కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థి గీశాడు… పై చిత్రాన్ని చూసి మీరు కథ కానీ కవిత కానీ వ్రాసి magazine.gdckld@gmail.com కు మెయిల్ చేసినట్లయితే ఉత్తమ కవిత లేక కథను వచ్చే సంచికలో  ప్రచురించి, బహుమతి ప్రధానము కూడా ఉండునని తెలియ చేస్తున్నాము.